بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 24.01.2025 (Telugu)**

# సరియ్యా కుర్జ్ బిన్ జాబిర్, సరియ్యా జీ ఖరద్ నేపథ్యంలో మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.01.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలపు సరాయా (యుద్ధాల) ప్రస్తావన జరుగుతుంది. ఇదే క్రమంలో నేడు మొదట సరియ్యా కుర్జ్ బిన్ జాబిర్‌ను ప్రస్తావింతును.

ఈ సరియ్యా హిజ్రీ ఆరవ సం॥లో ఉరాయిాన్ ప్రాంతంలో జరిగింది. కొందరి దృష్టిలో ఇది సరియ్యా సయీద్ బిన్ జైద్ అనబడును. కాని అధికులు దీనిని సరియ్యా కుర్జ్ బిన్ జాబిర్ అని అంటారు. మరొక కథనం ప్రకారం ఇది సరియ్యా జరీర్ బిన్ అబ్దుల్లాహ్ అనబడుతుంది. కాని దీనిని కొందరు రద్దు కూడ చేశారు.

ఈ సరియ్యా వివరాలు ఇట్లు గలవు. ఉకల్ మరియు ఉరైనా తెగలకు చెందిన దాదాపు ఎనిమిది మంది మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరైరి. అప్పుడా వ్యక్తులు అనారోగ్యంగా కూడ ఉండిరి. మాకు ఆశ్రయమిచ్చి, మాకు భోజనం పెట్టండని వేడుకొనిరి. వారు మస్జిద్ నబ్వీలో నివాసముండసాగిరి. తద్వారా త్వరలోనే స్వస్థత పొందిరి. కాని మదీనా వాతావరణం వారికి అనుకూలించ లేదు. కావున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి, ఆదేశంతో వీరు ఒంటెల కంచెల వైపు వెళ్లిపోయిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనంత కరుణతో వ్యవహరించినను వీరు పశువుల కంచెలకు చేరుకున్న తర్వాత అవిశ్వాసులుగా మారి, ఒంటెలను దొంగలించి తమ వెంట తీసుకొని వెళ్లిరి. అనగా ఆరోగ్యవంతులైన తర్వాత వీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మోసం చేసిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్ర్యం ప్రసాదించిన బానిస గులాం యసార్ మరియు అతని కొందరు సహచరులు వారిని వెంబడించిరి. తద్వారా వారు ముస్లింలతో యుద్ధం చేసి ఎంతో కిరాతకంగా యసార్ చేతులు, కాళ్లు నరికి, వారి కండ్లు, నాలుకపై ముళ్ళను కుచ్చి కుచ్చి వారిని షహీద్ చేసిరి. అనంతరం వీరు కాపరుల వద్దకు వచ్చి వారందరిని హత్య చేశారు. ప్రాణాలు దక్కించుకున్న ఒక వ్యక్తి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై ఇట్లు వేడుకొనెను. వారు నా సహచరులందరిని హత్య చేసి ఒంటెలను తీసుకొని పోయారు. ఈ సమాచారం తెలిసిన తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇరవై మందితో కూడిన ఒక బృందంను

పంపారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థన వలన ఈ బృందం అదే లేదా మరుసటి రోజు వారందరిని బంధించి, వారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో ప్రవేశపెట్టిరి.

వివిధ కథనాల ప్రకారం వారు కాపరులతో వ్యవహరించిన విధంగానే వారితో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యవహరించిరి. కాని అప్పటి వరకు ఇస్లాంలో ముస్ల (శత్రువుల శవాలను కించపరచుట) నిషిద్ధ బోధన అవతరించలేదు. ఈ నిషిద్ధ ఆదేశం అవతరించిన తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడైనా సైన్యంను పంపినప్పుడు ముస్ల చేయకూడదని, దాన ధర్మాలు చేయాలని ఆదేశించేవారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. ఈ రోజులు ముస్లింల కొరకు చాలా ప్రమాదకరంగా ఉండెను. ఎందుకనగా ఖురైష్ మరియు యూదుల ప్రేరణ వలన దేశం మొత్తం వారితో శత్రుత్వంలో అగ్ని రవ్వ వలె మండుతుండెను. వారు తమ నూతన విధానం ప్రకారం మదీనాపై నేరుగా దాడి చేసే బదులు ముస్లింలను మోసం చేసి వారికి నష్టం కలిగించాలని తీర్మానించిరి.

ఆయా క్రూరులను శిక్షించుట గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. ఈ విషయంలో హింస ఆయా అవిశ్వాసుల నుండే మొదలయ్యెను. ఇలాగే ఈ తీర్పు కూడ మూసా శాసనం ప్రకారం చేయబడెను. అయినను ఇస్లాం దీనిని కొనసాగించలేదు. భవిష్యత్తులో ఈ పద్ధతిని నిషేధించెను.

మియూర్ గారితో సహా కొందరు పశ్చిమ పరిశోధకులు ఈ సంఘటనను ప్రస్తావిస్తు తమ అలవాటు ప్రకారం ఇట్లు విమర్శించారు. దీని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. ఈ విషయంలో ఇస్లాం పూర్తిగా ధర్మబద్ధంగా వ్యవహరించెను. ఎందుకనగా ఈ తీర్పు ఇస్లాంది కాక హజ్రత్ మూసా (అ) గారిది. వారి శాసనంను హజ్రత్ యేసు క్రీస్తు రద్దు చేయకుండా దానిని కొనసాగించారు. అయినను 'ఒక చెంప మీద కొడితే ఇంకొక చెంప చూపించండి' అను హజ్రత్ యేసు క్రీస్తు వచనం మన విమర్శకుల దృష్టిలో ఉన్నచో ఈ బోధన ఒక బుద్ధిమంతుని దృష్టిలో ఆచరించదగ్గదా అనే ప్రశ్న ఉత్పన్నమగును. నేటి వరకు ఎవరేని క్రైస్తవ పురుషుడు లేదా స్త్రీ లేదా క్రైస్తవ పక్షం లేదా క్రైస్తవ ప్రభుత్వం ఈ బోధనను ఆచరించిందా? వేదికలపై నిలబడి ఉపదేశించుటకు నిస్సందేహంగా ఇదొక గొప్ప బోధన. కాని ఆచరణ ప్రపంచంలో ఈ బోధనకు ఎలాంటి ప్రాముఖ్యత లేదు. ప్రపంచంలో స్వచ్ఛమైన శాంతిని స్థాపించి నిజమైన మధ్యస్థ బోధనను పవిత్ర ఖుర్ఆన్ బోధిస్తుంది. అనగా ప్రతి నేరానికి దానిని అనుగుణంగా, దాని కఠినత్వంను బట్టి శిక్ష ఉండవలెను. కాని క్షమించినచో లేదా తగ్గించినచో సంస్కరణ జరిగే అవకాశమున్నచో క్షమించుట లేదా తగ్గించుట మంచిది. ఇటువంటి వ్యక్తి దేవుని దృష్టిలో ప్రతిఫలమునకు అర్హుడగును. సముచిత హద్దును దాటకూడదని ఇస్లాం పరిమితం చేసెను. ముస్ల వంటి క్రూరమైన శిక్షలను పూర్తిగా నిషేధించెను. ఇందుకు భిన్నంగా క్రైస్తవులు హజ్రత్ యేసు క్రీస్తు గారి ఈ దర్శనీయ బోధన ఉన్నను ఆచరణ రూపంలో శత్రువులతో ఎలా వ్యవహరించారు, యుద్ధాలలో ఎటువంటి పనులకు పాల్పడ్డారు, ఇప్పటికి పాల్పడుతున్నారో చరిత్రలో తెరిచిన ఒక కాగితం. వాటిని ఇచట ప్రస్తావించవలసిన అవసరం లేదు. వీరు చేయని పనంటూ ఏమున్నది.

ఇప్పుడు జీ ఖరద్ అనబడు మరొక ఘజ్వ (యుద్ధం) గురించి ప్రస్తావింతును. ఇది ఎప్పుడు

సంభవించిందో అనే విషయం గురించి చరిత్రకారులు, హదీస్ రచయితలలో విభేదాలున్నాయి. ఇది హుదైబియా శాంతి ఒప్పందం తర్వాత ఖైబర్ యుద్ధం కంటే ముందు జరిగిందని హదీస్ రచయితలు వ్రాశారు. కాని లిహ్‌యాన్ యుద్ధం తర్వాత ఇది జరిగిందని చరిత్రకారులు అంటున్నారు. ఇది ఖైబర్ యుద్ధం కంటే మూడు రోజుల క్రితం జరిగిందని ఇమామ్ బుఖారి, ఇమామ్ ముస్లిం ప్రస్తావించారు. హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఈ యుద్ధం హిజ్రీ ఏడవ సం॥లోని మొహర్రమ్ నెలలో జరిగిందని వ్రాశారు.

ఈ యుద్ధ వివరాలు ఇట్లు గలవు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద పాలు ఇస్తున్న ఇరవై ఒంటెలు ఉండెను. అలాగే మరికొన్ని ఇతర ఒంటెలు కూడ వాటికి తోడుగా ఉండెను. ఈ ఒంటెలు కంచెలలో మేపబడేవి. ఒక కాపరి ప్రతి రోజు మగ్రిబ్ సమయంలో వాటి పాలను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించేవాడు. ఒక రోజు ఉయైనా ఫరాజీ అనే వ్యక్తి బనూఘత్ఫాన్ యొక్క నలభై అశ్వరోహనులతో కలిసి వీటిపై దాడి చేసెను. వీరు ఒంటెలను దొంగలించి తీసుకెళ్లిరి. దాడి చేస్తున్నప్పుడు ఈ ఒంటెల కాపరి అయిన అబూజర్ కుమారుడైన జర్‌ను వీరు హత్య చేసిరి. ఇలాగే అబూజర్ భార్య లైలాను బంధించి ఎత్తుకెళ్లిరి. అహ్‌జాబ్ యుద్ధం సందర్భంన ఉయైనా అనే వ్యక్తి బనూఫజారా తెగకు నాయకుడిగా ఉండెను. ఉయైనా మక్కా విజయం తర్వాత లేదా మరొక కథనం ప్రకారం మక్కా విజయం కంటే ముందే ఇస్లాం స్వీకరించెను. అతడు హునైన్, తాయిఫ్ యుద్ధాలలో కూడ పాల్గొనెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇతణ్ణి బనూ తమీమ్‌ను శిక్షించుటకు 50 మంది సవారులతో పంపిరి. ఈ సైన్యంలో ఒక్క ముహాజిర్ లేదా అన్సార్ అనుచరుడు లేకుండెను.

సిద్దీఖ్ (హ॥జ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు) హయాంలో ఇతడు ధర్మభ్రష్టుడయ్యెను. తులైహ ప్రకటన తర్వాత అతడు అతనితో చేతులు కలిపి అతని బైఅత్ చేసెను. ఇతడు బంధించబడి హ॥జ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు వద్ద ప్రవేశ పెట్టబడినప్పుడు వారు రజియల్లాహు అన్‌హు అతణ్ణి కరుణిస్తు అతణ్ణి క్షమించిరి. అనంతరం అతడు మరల ఇస్లాంను స్వీకరించెను.

దీని వివరాలు ఇట్లు గలవు. ఉయైనా దాడి కంటే ముందు హ॥జ్రత్ అబూజర్ (రజి) ఒంటెల కంచె వైపు వెళ్లుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి కోరిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అచట నీపై శత్రువు దాడి చేయవచ్చునని నాకు ప్రమాదం కనిపిస్తుంది. ఎందుకనగా మనం ఉయైనా, అతని సహచరులతో సురక్షితంగా లేము. ఈ ప్రాంతం కూడ వారి వైపే ఉన్నది. హ॥జ్రత్ అబూజర్ (రజి) పట్టుబట్టిరి. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీ కుమారుడు హత్యకు గురై, నీ భార్య బంధించబడునని, నువ్వు ఒక కర్ర సహాయంతో వచ్చెదవనే ప్రమాదం నాకు కనిపిస్తుంది. హ॥జ్రత్ అబూజర్ (రజి) ఇట్లనిరి. నీ గురించి ప్రమాదముందని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినను నేను పట్టుబట్టినందుకు నాకు ఆశ్చర్యం కలిగింది. అల్లాహ్ ప్రమాణంగా అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన విధంగానే జరిగింది. నేను ఇంట్లోనే ఉంటిని. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెలు గుడిసెలకు తిరిగి వచ్చెను. అవి మంచిగా మేపబడినవి అనగా వాటికి నీళ్లు, గడ్డి అందించబడెను. వాటి పాలు పిండబడెను. అనంతరం మేము

నిద్రకు ఉపక్రమించితిమి. అప్పుడు రాత్రి పూట ఉయైనా నలభై మంది సవారులతో కలిసి మాపై దాడి చేసెను. వారు వచ్చి పిలువగా నా కుమారుడు బయటికి వెళ్లెను. అప్పుడతణ్ణి వారు హత్య చేసిరి.

ఈ సంఘటన వలన శత్రువులను వెంబడించుటకు హ్జ్రత్ సల్మా బిన్ అక్వ (రజి) బయలు దేరినట్లు ప్రస్తావన లభిస్తుంది. ఒంటెలను తీసుకొని వెళ్తున్న వారిని సల్మా బిన్ అక్వ (రజి) వెంబడించిరి. వారిపై తీవ్రంగా దాడి చేసి చాలా ఒంటెలను తిరిగి పొందుటలో సఫలమైరి. ఈ విషయం మొత్తం గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినప్పుడు మదీనాలో ప్రకటన చేయించిరి. ఈ ప్రకటన విని చాలా మంది గొప్ప అనుచరులు హాజరైరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాద్ బిన్ జైద్ (రజి)ను నాయకునిగా నియమించి, వెంబడించాలని పంపిరి. స్వయాన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఐదు వందలు లేదా ఏడు వందల అనుచరులతో బయలు దేరిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మిఖ్దాద్ బిన్ అస్వద్ (రజి) బర్ఛీకి పతాకం కట్టిరి. ఈ యుద్ధంలో ఒక సంఘటన ప్రస్తావన ఇట్లు లభిస్తుంది. ఇబ్నె ఇస్హాక్ ఇట్లు వ్రాసిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూఅయాష్! నీ అశ్వంను నీ కంటే మెరుగైన వ్యక్తికి ఇచ్చినచో అతడు శత్రువును పట్టుకొనును గదా! హ్జ్రత్ అబూఅయాష్ (రజి) ఇట్లు బదులిచ్చెను. ఓ దైవ ప్రవక్త! నేను అందరికంటే మంచి సవారిని. ఇలా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చెప్పిన తర్వాత నా ఒంటెను పరుగెత్తించడం మొదలు పెట్టితిని. అనంతరం యాభై గజాలు నడవగానే అది నన్ను క్రింద పడవేసెను. తన అశ్వంను నీ కంటే మెరుగైన సవారికి ఇవ్వాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినను నేనే ఉత్తమ సవారినని చెప్పినందుకు నాకు ఆశ్చర్యం కలిగింది. అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూఅయాష్ (రజి) అశ్వంను తీసుకొని హ్జ్రత్ ముఆజ్ బిన్ మాయిస్ (రజి) కు అందించిరి. ఈ యుద్ధంలో అనుచరులు ఎంతో వీరత్వం, త్యాగస్ఫూర్తితో పోరాడిరి. ఇంకొందరు అనుచరులు గొప్ప ధైర్యసాహసాలను ప్రదర్శించి అమరులైనారు.

ఖుత్బా ముగింపులో హుజూరె అన్వర్ ఈ వివరాలు ఇంకా కొనసాగునని తెలిపిరి.

---

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*